Title Code:T/TG/2024/0625/0392/884
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, అక్టోబరు 2, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



మా పాఠకులకు, శ్రేయోభిలాషులకు
**విజయదశమి శుభాకాంక్షలు**
దసరా సందర్భంగా 2-10-2025 గురువారం సెలవు. కావున శుక్రవారం సంచిక వెలువబడదు. పునర్దర్శనం శనివారం

# దసరా తరువాత బిసి గర్జన



హైదరాబాద్ : బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చేసిన కృషి, పడిన తపన గురించి బిసిలకు వివరించేందుకు దసరా పండుగ త ర్వాత 'బిసి గర్జన' పేరిట భారీ బహిరంగ సభ ని ర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మ హేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితో సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కై వసం చేసుకోవాలని మంత్రులకు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జెడ్‌పిటిసి అభ్యర్థుల జాబితాను ఈ నెల ఏడవ తేదీన ప్రకటించే విధంగా కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. బిసి రిజర్వేషన్లపై కోర్టులో దాఖలైన కేసు, ఈ నెల ఎనిమిదిన విచారణ, ఈ కేసులో పార్టీ బిసి నేతలతో ఇం ప్లీడ్ పిటిషన్ దాఖలు చేయించడం, జడ్‌పిటిసి పదవులకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులతో జాబితా సిద్ధం చేసుకోవడం ముఖ్యంగా బిసిల కోసం తాము పడిన కష్టాన్ని, తీసుకున్న చర్యల గురించి బిసిల్లోకి మరింతగా తీసుకెళ్ళాల్సిన అంశంపైనా వారు చర్చించారు. బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారు రాజకీయంగా పైకి ఎదగాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కూడా ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



# ఇచ్ఛంపల్లికి షరతులతో ఓకే

ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో తెలంగాణ స్పష్టీకరణ

రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలి

152.17 టీఎంసీల మేర రాష్ట్ర అవసరాలకు రక్షణ కల్పించాలి



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

## త్వరలో ట్రంప్, మోదీ భేటీ

26, 27వ తేదీల్లో మలేసియాలో ఆసియాన్ శిఖరాగ్రం

కౌలాలంపూర్‌లో నేతల భేటీకి అవకాశం





## దేశ నిర్మాణమే సంఘ్ ధ్యేయం

సవాళ్లను తట్టుకొని స్థిరంగా నిలిచింది.. భిన్నత్వంలో ఏకత్వమే మనదేశ ఆత్మ

ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



## పేదవాళ్ల కోసం అన్న క్యాంటీన్లు ఇంకా పెంచుతాం: సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి అక్టోబర్ 1 : పేదవాళ్ల కోసం అన్న క్యాంటీన్లు ఇంకా పెంచుతామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖ ఐటి హబ్ గా మారబోతుందని అన్నారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో సామాజిక పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల సేవలో ప్రజావేదిక సభలో సిఎం మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రూ. 2 వేల కోట్లు ఖర్చుపెట్టి వందశాతం అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడామని రూ.11,400 కోట్లు ఇప్పించామని తెలియజేశారు. ప్రపంచస్థాయి కంపెనీలు విశాఖకు తరలివస్తాయని, 10, 579 మందికి వితంతు పింఛన్లు ఇచ్చామని చెప్పారు. ప్రతి నెలా ఒకటినే పింఛన్ల పండుగ చేసుకుంటున్నామని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. %ూశ్రీంశీ =ఋఔ% – తొలి టెస్ట్‌కి బుమ్రా దూరం? గిల్ ఏమన్నాడంటే.. ఈ 16 నెలల్లో పేదలకు రూ. 48,019 కోట్లు ఇచ్చామని చెప్పారు. గతంలో ఒక నెల తీసుకోకపోతే ఇచ్చేవాళ్లు కాదని.. ఇప్పుడు తర్వాత నెలలో కూడా తీసుకోవచ్చునని తెలిపారు. పింఛన్ల పంపిణీ సమయంలో ఎక్కడ ఉంటే అక్కడ తీసుకునే అవకాశం ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. పింఛన్ సొమ్మును పది రెట్లు పెంచిన ఘనత టిడిపిది అని కొనియాడారు. మహిళలను అన్ని రంగాల్లో పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ప్రతినె లా ఒక గ్రామానికి నేరుగా వచ్చి తానే పర్యవేక్షిస్తున్నానని, 2 కోట్ల 66 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, రూ. 1,718 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఆగష్టు 15న స్త్రీశక్తి పథకం తీసుకొచ్చామని, ఒకప్పుడు పది లక్షల మందే బస్సులు ఎక్కేవారని.. ఇప్పుడు డబుల్ అయిందని ప్రశంసించారు. ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశం అని చంద్రబాబు స్పష్టం చేశారు

# దూసుకొస్తున్న వాయుగుండం

### నాన్‌స్టాప్ వానలే వానలు.

హైదరాబాద్,అక్టోబరు 1 బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ మరో అలర్ట్ జారీ చేసింది. పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు పేర్కొంది. ఉత్తర–వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రస్తుతానికి విశాఖపట్నంకి 400 కి.మీ., గోపాల్‌పూర్ (ఒడిశా)కి 420 కి.మీ పారాదీప్ (ఒడిశా)కి 500 కిమీ దూరంలో కేంద్రీకృతం అయిందని పేర్కొంది. వాయుగుండం మరింత బలపడి.. శుక్రవారం తెల్లవారుజామున గోపాల్‌పూర్–పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా.. వాయుగుండం నేపథ్యంతో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్ కు వారం రోజుల పాటు వర్ష సూచన చేసింది.. కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన చేయడంతోపాటు.. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాయుగుండం ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది. దక్షిణకోస్తాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.మరోవైపు తెలంగాణలోనూ మూడు,



నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది.

## తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు

మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే



వాయిస్ టుడే
గురువారం, అక్టోబరు 2, 2025

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 'టైగర్ దామన్న'గా సుపరిచితులైన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో రాంరెడ్డి నారాయణరెడ్డి, కమలాదేవి దంపతులకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి 1952 సెప్టెంబర్ 14న జన్మించారు. ఖమ్మం జిల్లాలో జన్మించినా తుంగతుర్తిలోనే ఆయన రాజకీయంగా ఎదిగారు. ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే చదువుకున్న ఆయన, ఆ తరువాత హైస్కూల్ విద్యను హైదరాబాద్‌లో పూర్తి చేశారు. డిగ్రీ వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో చదివారు. తుంగతుర్తికి చెందిన వరూధినీ దేవిని వివాహం చేసుకొని అక్కడే స్థిరపడ్డారు. 1985లో రాజకీయాల్లో చేరి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించారు. 2008లో నియోజకవర్గాల పునర్విభజన జరిగే వరకు తుంగతుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1985, 1989, 2004లో మూడుసార్లు గెలుపొందారు. 1994లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో పోటీ చేసినా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఆయన 1992లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో ఐటీ శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఆయన సోదరుడు రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ఖమ్మం జిల్లా నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## దసరా తరువాత బిసి గర్జన

నిర్ణయించారు. ఈ విషయంపై బిసి మంత్రులు, ఎమ్మెల్యేలతో మరోసారి ప్రత్యేకంగా సమావేశమై బహిరంగ సభను ఎక్కడ నిర్వహించాలి ?, ఏ తేదీన నిర్వహించాలి ? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన మేరకు రిజర్వేషన్లు కల్పించిన అంశంపై తిరిగి కామారెడ్డిలో బహిరంగ సభ నిర్వహించాలని అనుకున్నప్పటికీ భారీ వర్షాల కారణంగా వాయిదా వేసిన అంశం కూడా చర్చకు వచ్చింది. బీసీ గర్జనను కామారెడ్డిలోనే నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అయినట్టు తెలిసింది. ఈ అంశంపై అందరితో చర్చించాకే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. %బూశ్రీంశీ =ఘుం% – మేడిగడ్డ పునరుద్ధరణ 5వ తేదీ వరకు పిసిసికి ఆశావాహుల జాబితా ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి నామినేషన్ల దాఖలు ప్రారంభం కానున్నందున ఏడవ తేదీన అభ్యర్థుల జాబితా ప్రకటించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఈ నెల 5 వ తేదీకల్లా ఆశావాహుల జాబితా సిద్ధం చేసి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేయాలని జిల్లా ఇంచార్జీ మంత్రులకు, జిల్లా మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం మరోసారి గుర్తు చేసారు. అయితే ఆశావాహులు ఎంతమంది ఉన్నప్పటికీ వడబోసి ఒక్కో స్థానానికి ముగ్గురు పేర్ల చొప్పున మాత్రమే పంపిస్తే ఎంపికకు సులువు అవుతుందని సీఎం సూచించినట్లు తెలిసింది. వడబోతలో ఎప్పటి నుంచి పార్టీలో ఉన్నారు, పార్టీకి వారు ఏ మేరకు సేవలందించారు, సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక జరగాలని సూచించారు. చడం జరిగింది. విజయావకాశాలు మెండుగా ఉన్న అభ్యర్థుల పేర్లనే పిసిసి అధ్యక్షుడికి పంపించాలని సూచించారు.

## తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే

హైదరాబాద్ : సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు కుటుంబ సభ్యులను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవుని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. డీజీపీ గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఏ లక్ష్యంలో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు. మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే నని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి చాలెంజ్. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాము . పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి..ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. బేసిక్ పోలీసింగ్ తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాము. మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారు. బయటకు రావడానికి, ఆయుదాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటన రిలీజ్ చేశారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగింది.. అని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు . వేణుగోపాల్ ఇచిన స్టేట్ మెంట్ జగన్ ఖండించారు . ప్రజా పోరాట పంథా సక్సెస్ అవట్లేదు అని మావోయిస్టులే అంటునారు. పోలీసులు వేధిస్తారని అని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన ప్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు..రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ సుజాతక్క కూడా లొంగిపోయారు . మావోయిస్టుల లతో మాకు ఇక్కడ సమస్య లేనపుడు వాళ్ళతో చర్చలు అనవసరం .సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీం లకు పూర్తి సహకారం ఉంటుంది. బేసిక్ పోలింగ్ & విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామని అన్నారు.

# ఇచ్చంపల్లికి షరతులతో ఓకే

### ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో తెలంగాణ స్పష్టీకరణ

### రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలి

### 152.17 టీఎంసీల మేర రాష్ట్ర అవసరాలకు రక్షణ కల్పించాలి



హైదరాబాద్: గోదావరి%–%కావేరి అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా గోదావరిపై ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మించి నీళ్లను తరలించేందుకు పలు షరతులతో రాష్ట్రం సమ్మతి తెలియజేసింది. గోదావరి జలాల్లో రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల వాటా నీళ్లను వినియోగించుకునేందుకు వీలుగా పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది. ఛత్తీస్‌గఢ్‌కి కేటాయించిన నికర జలాల వాటాలో ఆ రాష్ట్రం వాడుకోకపోవడంతో మిగిలి ఉన్న 148 టీఎంసీల గోదావరి జలాలను ఈ ప్రాజెక్టులో భాగంగా తరలించేందుకు ఆ రాష్ట్ర అంగీకారం తీసుకోవాలని తెలిపింది. ఇచ్చంపల్లికి దిగువన తెలంగాణకు ఉన్న 152.17 టీఎంసీల అవసరాలకు తొలి ప్రా ధాన్యతనిస్తూ రక్షణ కల్పించాలని కోరింది. ఇచ్చంపల్లి బరాజ్‌తో సమ్మక్క సాగర్ బరాజ్ దిగువ భాగంలో ఎలాంటి వరద ముప్పు ఏర్పడకుండా భరోసా కల్పించాలని షరతు విధించింది. ఇచ్చంపల్లి బరాజ్‌ను నిర్మిస్తే కలిగే ప్రభావాలను విశ్లేషించడానికి సిమ్యులేషన్ అధ్యయనాలను జరపాలని సూచించింది. కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) బుధవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా నిర్వహించిన పాలకమండలి సమావేశంలో తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) అంజాద్ హుస్సేన్, హైడ్రాలజీ ఎస్ఈ వెంకటరమణ, అంతర్రాష్ట్ర జల విభాగం ఎస్ఈ ఎస్.విజయ్‌కుమార్, గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్యం ప్రసాద్ రాష్ట్రం తరఫున వాదనలు వినిపించారు.

#### 74 టీఎంసీలు కేటాయించాలి

ప్రాజెక్టు ద్వారా తరలించనున్న 148 టీఎంసీల్లో రాష్ట్రానికి కేవలం 45 టీఎంసీలే కేటాయించారని, అలా కాకుండా 50 శాతం (74 టీఎంసీలు) కేటాయించాలని తెలంగాణ మరోసారి డిమాండ్ చేసింది. కరువు పీడిత ప్రాంతాల తాగు, సాగునీటి అవసరాలను తీర్చడానికి అదనంగా మరో 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి అనుమతించాలని కోరింది. ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని కృష్ణా పరీవాహకం పరిధిలో రెండు జలాశయాలను, కాల్వలను నిర్మించాలని, రాష్ట్రానికి కేటాయించిన కోటాను తాము ఎక్కడైనా వాడుకునే స్వేచ్ఛను కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

సాగర్/టెయిల్‌పాండ్ కింద రాష్ట్రంలో ఉన్న ఆయకట్టు భూములు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే కాల్వల కారణంగా ముంపునకు గురికాకుండా రక్షణ కల్పించాలని, భూసేకరణను సాధ్యమైనంతగా తగ్గించాలని సూచించింది. ప్రాజెక్టుకు సంబంధించిన సరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయూ)లోని నిబంధనల విషయంలో అన్ని రాష్ట్రాల అంగీకారం తీసుకున్న తర్వాతే సంతకాల సేకరణ జరపాలని పేర్కొంది.

#### ఏపీ ప్రతిపాదనలపై అభ్యంతరం

గోదావరి–కావేరి అనుసంధానంలో అంతర్భాగంగా చింతలపాడు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పలనాడు కరువు నివారణ ప్రాజెక్టు, గుండ్రేవుల రిజర్వాయర్ అనే నాలుగు ఇంట్రా లింక్ ప్రాజెక్టులను చేపట్టేందుకు అనుమతి కోరుతూ ఏపీ చేసిన ప్రతిపాదనలపై ఈ సమావేశంలో తెలంగాణ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. గోదావరి, కృష్ణా ట్రిబ్యునళ్ల తీర్పులతో పాటు రాష్ట్ర పునర్విభజన చట్టానికి ఈ ప్రతిపాదనలు విరుద్ధమని స్పష్టం చేసింది.

# దేశ నిర్మాణమే సంఘ్ ధ్యేయం

### ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



న్యూఢిల్లీ: దేశ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) అద్వితీయమైన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తితో కార్యాచరణ కొనసాగిస్తోందని అన్నారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన సంఘ్‌పై ఇప్పటిదాకా ఎన్నో దాడులు జరిగాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ఏనాడూ ఎవరిపైనా విద్వేషం ప్రదర్శించలేదని, అందరినీ అక్కున చేర్చుకుందని కొనియాడారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సంఘ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కులం, జాతి అనే అడ్డుగోడలను తొలగించి, సమాజంలో ప్రజల మధ్య సామరస్యం, సోదరభావం పెంపొందించడమే లక్ష్యంగా దేశంలో నలుమూలలకూ సంఘ్ విస్తరించిందని చెప్పారు. సమీకృత సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తోందని ఉద్ఘాటించారు. బ్రిటిషర్ల పాలనలో జరిగిన అకృత్యాలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు స్వయంసేవకులు ఆశ్రయం ఇచ్చారని, స్వాతంత్ర్య సమరంలో ఎంతోమంది సంఘ్ నాయకులు అరెస్టయ్యి జైలుశిక్ష అనుభవించారని చెప్పారు. దేశాన్ని ప్రేమించడమే ఆర్ఎస్ఎస్ విధానమని స్పష్టంచేశారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే... "ఆర్ఎస్ఎస్ ఆశయాలను అణచివేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. ఇష్టానుసారంగా ఆరోపణలు చేశారు. తప్పుడు కేసులు పెట్టారు. సంఘ్‌ను శాశ్వతంగా నిషేధించే ప్రయత్నాలు కూడా చేశారు. లెక్కలేనన్ని సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ సంఘ్ ఏనాడూ వెనక్కి తగ్గలేదు. మహా మర్రి వృక్షంగా స్థిరంగా నిలిచింది. ఎవరినీ ద్వేషించలేదు. ఎందుకంటే మనమంతా ఈ సమాజంలో భాగమే. ఇక్కడ మంచితోపాటు చెడును కూడా స్వీకరించాల్సిందే. సంఘ్ అధినేత గురూజీ గోల్వాల్కర్‌పై తప్పుడు కేసు నమోదుచేసి, జైలుకు పంపించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన విజ్ఞత ప్రదర్శించారు. ఆర్ఎస్ఎస్‌కు వందేళ్లు పూర్తవుతున్నాయి. మన సంస్కృతి సంప్రదాయాలను బతికించుకోవాలన్న ఉద్దేశంతో సరిగ్గా వందేళ్ల క్రితం విజయ దశమి రోజున సంఘ్ స్థాపన జరిగింది. అప్పటి నుంచి దేశ ప్రగతికి కృషి చేస్తూనే ఉంది. దేశ భక్తి, ప్రజాసేవకు పర్యాయపదం ఆర్ఎస్ఎస్. 'ఒకే భారత్, మహోన్నత భారత్' అనే సిద్ధాంతాన్ని సంఘ్ విశ్వసిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వమే మనదేశ ఆత్మ. అది విచ్ఛిన్నమైతే దేశం బలహీనపడుతుంది. దేశంలో జనాభా స్థితిగతుల్లో మార్పులు వస్తుండడం ఆందోళనకరం. ఈ పరిణామం దేశ భద్రతకు, సామాజిక సామరస్యానికి ప్రమాదకరం. బాహ్య శక్తులు మన దేశంలోకి చొరబడి వేర్పాటువాద సిద్ధాంతాలను నూరిపోస్తున్నాయి. చొరబాటుదారుల నుంచి మన పౌరులను కాపాడేందుకు 'డెమొగ్రఫిక్ మిషన్'ను ప్రకటించాం. 1962లో యుద్ధం సమయంలో, 1971 నాటి సంక్షోభంలో, 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్లలో వారు విశేషమైన సేవలందించారు. బాధితులను ఆదుకున్నారు. సంఘ్ సేవలను మాజీ రాష్ట్రపతులు అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ కూడా ప్రశంసించారు. వార్ధాలోని సంఘ్ క్యాంప్‌ను మహాత్మాగాంధీ సందర్శించారు. సంఘ్ సిద్ధాంతాలను కొనియాడారు.

# త్వరలో ట్రంప్, మోదీ భేటీ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెలాఖరులో మలేసియాలో భేటీ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కౌలాలంపూర్‌లో ఈ నెల 26, 27వ తేదీల్లో జరిగే 47వ ఆగ్నేయ ఆసియా దేశాల సమాఖ్య (ఆసియాన్) శిఖరాగ్రానికి ఇద్దరు నేతలు హాజరుకా నున్నారు. ఈ సందర్భంగా వీరు సమావేశమవుతారని విశ్వసనీయవర్గాల సమా చారం. సమావేశానికి రావాలంటూ మలేసియా ఇప్పటికే ఇద్దరు నేతలకు ఆహ్వానం పంపించింది. ట్రంప్ పర్యటన ఖరారైన పక్షంలో, అమెరికా భారత్‌పై 50 శాతం టారిఫ్‌లను విధించిన తర్వాత ఇద్దరు నేతలు కలుసుకునే మొట్టమొదటి అంతర్జాతీయ సమావేశం అవుతుంది.










# హైదరాబాద్‌లో ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాలుగో సీజాన్

దేశవ్యాప్తంగా వాలీబాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆర్‌ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్‌కు రంగం సిద్ధమైంది. పది జట్లు బరిలో నిలిచిన ఈ మెగా లీగ్ హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా గురువారం నుంచి సందడి చేయనుంది. తొలి రోజు ఆతిథ్య హైదరాబాద్ బ్లాక్ హాక్స్, డిఫెండింగ్ చాంపియన్ కాలికట్ హీరోస్ జట్ల మధ్య జరగనున్న హోరాహోరీ మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. సొంత గడ్డపై బరిలోకి దిగుతున్న హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌కు బ్రెజిల్ ఆటగాడు పాలో లమౌనీర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, పటిష్టమైన కాలికట్ హీరోస్‌కు అనుభవజ్ఞుడైన మోహన్ ఉక్రపాండియన్ నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సీజన్ ప్రారంభాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లో నిర్వాహకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగ్ సహ-వ్యవస్థాపకుడు బేస్‌లైన్ వెంచర్స్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ తుహిన్ మిశ్రా, లీగ్ సీఈఓ జాయ్ భట్టాచార్య, టైటిల్ స్పాన్సర్ – ఆర్ ఆర్ కేబుల్ గ్లోబల్ డైరెక్టర్ కీర్తి కాబ్రా, ఆర్‌ఆర్ కేబుల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శిశిర్ శర్మ, స్కాపియా వ్యవస్థాపకుడు & CEO అనిల్ గోటేటి తో పాటు పది ఫ్రాంచైజీల కెప్టెన్లు హాజరయ్యారు.



## శ్రీ దుర్గా దేవి పూజాపాల్గొన్న గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్

రాజేంద్ర నగర్ 01 అక్టోబర్ (వాయిస్ టుడే): మణికొండ పంచవటి కాలనీకి చెందిన కొనతం లక్ష్మణ్ గౌడ్ నవరాత్రుల సందర్భంగా నేడు శ్రీ దుర్గాదేవి పూజ మరియు హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ , మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి , నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## అబ్బాయి కనిపించడం లేదు



అల్లాపూర్..01. అక్టోబర్ (వాయిస్ టుడే): ఈ పోటోలు ఉన్న అబ్బాయి పేరు : మహమ్మద్ రెహాన్ తండ్రి పేరు ఖాజీమ్.. అతనికి 17 సంవత్సరాలు కులం ముస్లిం బ్లాక్ 414 రాజీవ్ గాంధీ నగర్ అల్లాపూర్ నివాసి.. అబ్బాయికి మతిస్థిమితం సరిగ్గా లేక తేది: 24.09.2025 నాడు మధ్యాహ్నం 12:00 బయట ఆడుకుంటాను అని తన తల్లికి చెప్పి బయటకు వెళ్ళి తిరిగి ఇప్పటి వరకు ఇంటికి రాలేదాని.. ఇట్టి అబ్బాయికి మతి స్థిమితం సరిగ్గా లేదు , వయస్సు:17ం గా వుంటుంది. డ్రెస్: పచ్చ కలరు షర్ట్, చమన్ ఛాయ కలర్ కలడు. ఈ అబ్బాయి ఎవరికి అయినా కనిపిస్తే దయచేసి ఈ క్రింది.. అల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఫోన్ చేసి తెలుపగలరు.. ఈ ఫోన్ నెంబర్లకు కాల్ చెయ్యవచ్చు. ఎస్పై మల్య నాయక్ No..8712663691... రేహాన్ తల్లి రేహాన్ తల్లి సాజిదా ఖాతున్ ఫోన్ No.9866253471.. ఆచూకీ తెలిస్తే వెంటనే కాల్ చేయాలని విన్నపం..



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ

### ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ,చిలకనగర్ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్ లోని న్యూ భరత్ నగర్ కాలనీ,హనుమాన్ నగర్,చిలకనగర్ డివిజన్ బ్యాంకు కాలనీలో వైభవంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ అని,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



శేరిలింగంపల్లి, అక్టోబర్ 1(వాయిస్ టుడే): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం దుర్గాష్టమి సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకర విజయ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజలు నిర్వహించారు. చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆయుధాలతో పాటు పెట్రోలింగ్ వాహనాలు, బైక్లు, కంప్యూటర్లు, ఇతర వస్తువులను వేద పండితుల మంత్ర ఉచ్ఛరణతో పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఐ విజయ్, డిఐ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి చిహ్నామని, సమాజంలో చెడును నిర్మూలించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేసిందని అన్నారు. ప్రమాదాలు, నేరాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు తక్షణమే స్పందించి ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని తమ సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు ఆంజనేయులు, కిష్టయ్య, కాజా, నరసింహారెడ్డి ,శ్యాం ప్రసాద్, ఏఎస్ఐలు అశోక్ బాబు, యాదమ్మ, శ్రీనివాస్, చంద్రకళ, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాసరెడ్డి, సాదిక్ అలీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నాచారం మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మెన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను బుధవారం ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు రానున్న ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, ఈవో వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, రాజీ రెడ్డి,రోకేష్ నరేశ్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాగంటి సునీత

జూబ్లీహిల్స్ 01 అక్టోబర్ (వాయిస్ టుడే): బోరబండ లో వివిధ దుర్గాదేవి మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ మాగంటి గోపీనాథ్ గారి సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ . కార్యక్రమంలో టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఎంపీ వద్దిరాజు దసరా శుభాకాంక్షలు



దసరా పండుగ (విజయదశమి)సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమైన పండుగగా జరుపుకునే దసరా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుతూ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా ప్రకటించిన విషయాన్ని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వాన జరిగిన మహోద్యమంలో బతుకమ్మ, దసరా పండుగలు కూడా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.విజయదశమి పర్వ దినం సందర్భంగా తెలంగాణ వాసులు, దేశం నలుమూలల,పలు దేశాలలో నివ సిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత కరుణా కటాక్షాలతో తెలంగాణ బిడ్డలందరికి మంచి జరగాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ వద్దిరాజు అభిలషించారు.




## సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(వాయిస్ టుడే): 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. నేటితరం ఇంట్లోని వయోవృద్ధులను భారంగా కాకుండా వారితో ప్రేమగా ఉన్నట్లయితే జీవితంలోని ఆటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుండి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి గౌడ్, ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రులు ఉత్సవ సందర్బంగా అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(వాయిస్ టుడే): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ కేటీఆర్ కాలనీలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ %డ% మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, మరియు కేటీఆర్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ శ్రీమాతా ఫుడ్ కోర్ట్ యజమాని గడ్డం మహేందర్ ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ , నాయకులు మహేందర్(మున్నా) , ఎన్ఎంసి యువజన అధ్యక్షులు ప్రవీణ్, యువకులు చెన్న కేశవ్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రగతినగర్‌లో బతుకమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(వాయిస్ టుడే): బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్‌లో లిమాజీ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీమతి మరికంటి భవాని , మరియు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి హాజరై విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో మహి ళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మను ఆడిపాడి ఘనంగా నిర్వహించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 2 అక్టోబరు 2025



## దేవీ నవరాత్రులు ఉత్సవ సందర్భంగా అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ అక్టోబర్1(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ నవరాత్రుల 10 రోజు సందర్భంగా జగద్గిరిగుట్టలో మగ్దూం నగర్ ముఖేష్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లిఅమ్మవారి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అలాగే అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. నాని శ్రీనివాస్. రాజు. ముఖేసింగ్ రూపేష్. నరేష్. తదితరులు పాల్గొన్నారు.




## దీక్ష భూమికి తరలిన స్వేరోస్ నాయకులు

నాచారం (వాయిస్ టుడే): మహారాష్ట్ర నాగపూర్‌లోని దీక్ష భూమికి హైదరాబాద్ నగరానికి చెందిన పలువురు స్వేరోస్ నాయకులు ,అంబేద్కర్ వాదులు తరలి వెళ్లారు. అశోక విజయదశమిలి పురస్కరించుకొని 1956లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధం స్వీకరించిన రోజు కావున బుద్ధుని దర్శనం చేసుకోవడానికి తరలి వెళ్లినట్లు నాయకులు కుమార్ షాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రావు యాదగిరి పలువురు అంబేద్కర్ వాళ్ళు ఉన్నారు.



## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే....

### నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి....

### ఎమ్మెల్యే ముఠాగోపాల్....

సికింద్రాబాద్, అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో రాబోయే ది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, త్వరలో జరగబోయే జిహెచ్ఎంసి కార్పొరేట్ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్ల లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం రాంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే తెలంగాణ రాష్ట్రం, ముషీరాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. త్వరలో జరిగే జిహెచ్ఎంసి కార్పొరేటర్ల ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్ల లను తామే కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముఠా జై సింహా, రాంనగర్, ముషీరాబాద్ డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, కొండా శ్రీధర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకుడు సుధాకర్ గుప్తా, వల్లాల శ్రీనివాస్ యాదవ్, ఆర్ మోజేష్, ఖదీర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## తారక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ....

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): తారక సేవా సమైక్య ఆధ్వర్యంలో తార్నాక ప్రధాన రహదారి పై ఉన్న పుష్పక్ బస్టాండ్ చలివేంద్రం వద్ద బుధవారం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి పూజ నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ చేసి పలువురికి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలకు ఉచితంగా పూజ సామాగ్రి అందజేసి పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేసి అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యలతో అన్ని రంగాల్లో రాణించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తారక సేవా సమాఖ్య ప్రతినిధులు అడుసుమెల్లి. చిట్టి వీరయ్య, మన్నే. నాగమల్లేశ్వరి, తోటకూర చంద్రమౌళి, కాట్రగడ్డ నాగేంద్రబాబు, బుజ్జి పాపయ్య,కిలారు చరణ్ సురేష్, మాదాల. రాధాకృష్ణ, కనకమెడల.రాంబాబు తో పాటు సమాఖ్య సభ్యులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సమస్యలు వినని ఎమ్మెల్యే..

రాజేంద్ర నగర్.. 01 అక్టోబర్ (వాయిస్ టుడే) మణికొండ లోని బిఆర్ఎస్ పార్టీ తరఫున మీడియా సమావేశం ఏర్పాటు.. సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి పార్టీ రాజేందర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి బుధవారం రోజున మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలనీ సందర్శించి ఈ మధ్య కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో జరిగిన తోపులాటలో సంబంధం లేని వారిని ఎఫ్.ఐ.ఆర్లో చేర్చి ఇబ్బందులకు గురి అయిన కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాష్ గౌడ్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించి రెండు వర్గాలను సమాధాన పరిస్తే బాగుండేదని, అట్లు వ్యవహరించక ఒక వైపు కొమ్ము కాయడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తూ, మొన్నటి శాసన సభ ఎన్నికలలో ఉపేందర్ నాథ్ రెడ్డి వర్గీయులు బి.ఆర్.ఎస్ పార్టీకి పనిచేసి ప్రకాష్ గౌడ్ గెలుపుకు తమ వంతు కృషి చేసినను పరిష్కారంగా తాను పార్టీ మారి తనకు మద్దతు తెలిపిన వారికి బహుమానముగా పోలీసు కేసుల పాలు చేయడం వింత కాగా ఇలాంటి పోలీస్ కేసులనేది కేవలం




మణికొండకే పరిమితం కాదనీ, ఈ మధ్యకాలంలో శంషాబాద్ లో ఒక బీ.సీ నాయకుడి పై కూడా తప్పుడు సమాచారం మేరకు కేసులు పెట్టడం జరిగిందనీ కార్తీక్ రెడ్డి దుయ్యబట్టారు.

కేసులు పెట్టినంత మాత్రాన మా కార్యకర్తలు బెదిరిపోయేది లేదని సమయం వచ్చినప్పుడు ప్రజలు ఇంతకు ఇంత బదులు అప్పచెపుతారని కావున పోలీసుల చేత బెదిరించడం అనేది మంచి సంస్కారం కాదని హితవు పలుకుతూ నియోజక వర్గ అభివృద్ధి కోరకు పార్టీ మారానని తెలిపిన ప్రకాష్ గౌడ్, అభివృద్ధిలో భాగమైన రాయదుర్గం నుండి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కొరకు మెట్రో రైల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదనీ ? కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అనుకూలిస్తే వచ్చే సంవత్సరానికి పూర్తయి పోయే పరిస్థితి ఉన్న మెట్రో రైల్ వచ్చి ఉంటే రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో నివసించే మొత్తం ప్రజలకు ఎంతో ఉపయోగ కరముగా ఉండేదనీ, పై పెచ్చు స్థానికులు విపరీతంగా ఉన్న ట్రాఫిక్ సమస్య నుంచి బయట పడే వారని మరియు స్థానికుల ఆస్తి విలువలు గణనీయంగా పెరిగేవనీ, ఇంతపాటి ప్రజా సౌకర్యం చేయలేని శాసన సభ్యుడు ఉంటే ఏమిటి లేకుంటే ఏమిటని, ప్రజా ప్రజానార్థం ఎంతో ఉపయోగపడే మెట్రో రవాణా సంస్థ కొరకు రాబోయే కాలంలో ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి ఒప్పించే దిశగా పనిచేస్తామని హెచ్చరిస్తూ హితవు పలికినారు. ప్రజాసౌకర్యార్థం కాలనీకి సంబంధించిన అరవై ఫీట్ ల రహదారి మార్గాన్నికి సంబంధించిన అడ్డంకులను తొలగించి ప్రజలు వాడుకోవడానికి వీలు కల్పించాలని శాసన సభ్యునీ మరియు మునిసిపల్ చైర్మన్ ను పలుమార్లు అడిగినను కేవలం కాకమ్మ కథలు చెప్పడం పరిపాటుకాగ స్థానికుల సహకారంతో అట్టి రహదారి మార్గాన్ని సుగమనం చేయడంలో అధ్యక్షునిగా తన పాత్ర అందరికీ తెలిపిన విషయం అని ఉపేంద్రనాథ్ రెడ్డి తెలుపుతూ పై పెచ్చు తామేమో సాధించామని అట్టి రహదారిన్ని ప్రారంభోత్సవం చేయడం వింతగా ఉన్నదని, మణికొండలో ఖబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడ వలసిన బాధ్యతను గుర్తు చేస్తు అందు కొరకై నడుం బిగించి పనిచేయమని డిమాండ్ చేయడం జరిగినది.



## రుద్రారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోగల రుద్రారంలో మున్సిపల్ అధికారులు మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మన్నె రాజు, వార్డు సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవంలో గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలతో భగవంతుని పూజిస్తారు పూలను పూజించే రోజు బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ అంటారు తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పండుగ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది మరియు మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులు, మాజీ ఎంపిటిసి మన్నె రాజు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ,ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ మహావీర్ భక్త మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం

### నిర్వహకులు తెలుగుదేశం పార్టి నాయకులు ఉప్పు రామకృష్ణ



కూకట్‌పల్లి, అక్టోబర్ 01(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8 వ రోజు మంగళవారం మూసాపేట్ శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ మహావీర్ భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారి మండపం దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు కూకట్ పల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టి నాయకులు ఉప్పు రామకృష్ణ భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహావీర్ భక్త మండలి సభ్యులు, మల్లేష్ నారాయనోల, జిల్లా గోపాల్, గాజుల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## భెల్‌లో ఘనంగా ఆయుధ పూజ



శేరిలింగంపల్లి, అక్టోబర్ 1(వాయిస్ టుడే): బీహెచ్ఈఎల్ కర్మాగారంలో బుధవారం ఆయుధ పూజలు ఎంతో ఘనంగా జరిగాయి. వివిధ బ్లాకులలో జరిగిన ఆయుధ పూజలలో బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.బి.రాజా హాజరై దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ అభివృద్ధి తో పాటు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఉద్యోగులందరికీ, వారి కుటుంబ సభ్యులకు పరిశ్రమలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.బి.రాజా తో పాటు బీహెచ్ఈఎల్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ సోను సింగ్ సక్వార్, పలువురు జిఎంలు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధం కండి

## బీసీలకు ఆర్ కృష్ణయ్య పిలుపు....

సికింద్రాబాద్, అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలలో పోటికి సిద్ధంగా ఉండాలని బీసీ అభ్యర్థులకు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్ లో 18 బిసి సంఘాల నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలు ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన తర్వాతే 42 శాతం రిజర్వేషన్లు సాధించామన్నారు. దీనికిగాను ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 9ను జారీ చేశారని, దీని ప్రకారం ఎన్నికల్లో రాజీ లేని పోరాటం చేసి కాపాడుకోవాలని అన్నారు. బీసీలకు న్యాయమైన వాటా వస్తుందన్న సమయంలో రిజర్వేషన్లు గిట్టని కొందరు 50% సీలింగ్ ఉందని చెప్పి ప్రజలలో ప్రచారం చేస్తున్నారనీ, మరికొందరు కోర్టుకు పోయి అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామని హెచ్చరించారు. సమాజంలోని ఏ వర్గం వారైనా బీసీ రిజర్వేషన్ వ్యతిరేకించరాదని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బీసీలు అగ్రకులాలు వందల సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నారని, ఒకే సాంప్రదాయం తో సోదర భావంతో కలిసి ఉన్నామన్నారు. బీసీలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. గతంలో మండల కమిషన్ ఉద్యమం సందర్భంగా రిజర్వేషన్ వ్యతిరేకించిన వారికి ఏ గతి



పట్టిందో ఒకసారి చరిత్ర చూసుకోవాలన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకించే వారిని తరిమికొట్టారని గుర్తు చేశారు. అనవసరంగా రిజర్వేషన్లు వ్యతిరేకించి గ్రామాలలో శాంతియుత వాతావరణం చెడగొట్టరాదన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని సుప్రీంకోర్టు అనేకమార్లు తీర్పించిందనీ గుర్తు చేస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం కల్పించిందన్నారు. ఏ సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో వాటా ఇవ్వాలి ఎస్సీ ఎస్టీ వారి జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాట ఉందని కానీ బీసీలకు ఇంతకాలం లేదన్నారు. ఇప్పుడు బీసీల జనాభా 50% ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని జనాభా కంటే తక్కువగానే ఇచ్చారని, బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దీనిని కూడా ఓర్వలేక పోతే సహించేది లేదని హెచ్చరించారు. అగ్రకులాలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడు బీసీలు వ్యతిరేకించలేదనీ, అలాగే బీసీ రిజర్వేషన్ అని వ్యతిరేకించడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, సి రాజేందర్, కోలా జనార్ధన్, బర్క్ కృష్ణ, కోట శ్రీనివాస్, జిల్లపల్లి అంజి, చెరుకు మణికంఠ, రాజునేత, అనంతయ్య, మోడీ రాందేవ్, గొరిగ మల్లేష్ యాదవ్, నిమ్మల వీరన్న, జి కృష్ణ యాదవ్, కోనూరు నరసింహా గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్, టి ఆర్ చంద్ర, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు పౌత్రికోత్సవం



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులకు పౌత్రికోత్సవం కలిగింది.వారి కుమారుడు నిఖిల్ చంద్ర సతీమణి అనీల బుధవారం మధ్యాహ్నం పండంటి ఆడబిడ్డకు జన్మనించారు.నిఖిల్ చంద్ర-అనీల దంపతులకు ఇంతకుముందు సహస్రిక అనే కూతురు ఉంది.అనీల హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మించారు,తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారు.రవిచంద్ర-విజయలక్ష్మీలు తమ చిన్న మనుమరాలును ఎత్తుకుని మురిసిపోయారు.ఈ సందర్భంగా వారికి  కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పి.హెచ్.డి సీటు సాధించిన పేదింటి ఆణిముత్యం



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని పేదింటి బిడ్డ, ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పి.హెచ్.డి 2025 ప్రవేశ పరీక్షలో హన్మజీపేట గ్రామానికి చెందిన మల్యాల రంజిత. తండ్రి మల్యాల రాజయ్య కూతురు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 51 ర్యాంక్ సాధించి,ఇంటర్వ్యూలో మెరిట్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి సీటును సాధించినది. భవిష్యత్తులో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలి అని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌ను కలిసిన జేయుడబ్ల్యూజే 143 జర్నలిస్టులు



వాయిస్ టుడే: ప్రజల సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరితను టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. సందర్భంగా టి యు డబ్ల్యూ జే 143 జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గా నూతనంగా నియామకమైన కలెక్టర్ హరిత ను కలిసి పూల మొక్క అందజేసినట్టు తెలిపారు. జర్నలిస్టులు సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, అందే దేవేందర్, బొడ్డు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న మాంసం విక్రయాలు బంద్: కమిషనర్



రామకృష్ణాపూర్ అక్టోబర్ 1 (వాయిస్ టుడే): అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చికెన్, మటన్ ఫిష్ దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు రావడం అందరికీ తెలిసిందేనని చికెన్ మటన్ దుకాణాల నిర్వాహకులు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి మాంసం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**మహా అన్న ప్రసాదం పంపిణీ**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ ఐ ముత్తయ్య**



నాగార్జునసాగర్ అక్టోబర్ 1 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్ నవరాత్రు ఉత్సవాలు రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పైలాన్ కాలనీలోని గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు బుధవారము మధ్యాహ్నం గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ ఐ ముత్తయ్య పాల్గొన్నారు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అన్నదాన కార్యక్రమం దాతలు కోదండరావ్ అప్పల నరసమ్మ, దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంగపుత్ర యూత్ బృందం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 1: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శు భసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

## సిరిసిల్ల జిల్లాలో ఎస్పీ ఆయుధ పూజ కార్యక్రమం



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్పీ మహేష్ బి గితే విజయదశమి సందర్భంగా ఎస్పీ కార్యాలయం లో పోలీసులు ఆయుధ పూజ నిర్వహించారు. విజయదశమి ప్రజలందరికీ విజయాలు చేకూర్చే విధంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్పి చంద్రయ్య, డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఐ లు మధుకర్, యాదగిరి, సిఐలు, కృష్ణ, నాగేశ్వరరావు, మధుకర్ ఉన్నారు.

## విజయదశమి సందర్భంగా శమీ పూజకు అన్ని ఏర్పాట్లు పూర్తి




సూర్యాపేట ,అక్టోబర్ 1(వాయిస్ టుడే ప్రతినిధి) విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం జరుగు షమీ పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల మండల పరిషత్ కార్యాలయంలో షమీ పూజ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లో ఏర్పాటుతో పాటు షమీ పూజ నిమిత్తం జమ్మి చెట్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. క్యూ లైన్ లతోపాటు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీరి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు , మున్సిపల్ సిబ్బంది వేణు తదితరులు పాల్గొన్నారు.

## నాళాలు, చెరువు శిఖం భూములు కాపాడాలి

**సిరిసిల్ల టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రమత్తు వీడాలి**




వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్తచెరువు (మినీ ట్యాంక్ బండ్) చెరువు మత్తడి, శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం అన్నారు. కొత్త చెరువు మత్తడి కాలువ శాంతినగర్ రోడ్డాం వరకు ఉండేది. అక్కడి నుండి మానేరు వాగులో  కలిసేవి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖ, అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువు మత్తడి కాలువ కనుమరుగైంది. చెరువు మత్తడి కాలువ మూసివేయడం ద్వారా వర్షాలు కురిసినప్పుడు శ్రీనగర్ కాలనీ, శాంతినగర్ వార్డులోకి వర్షం నీరు ఇండ్లలోకి ప్రవేశిస్తుంది. గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన తగు చర్యలు తీసుకోలేదు.జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత జిల్లా అధికారులు కొత్తచెరువుకు సంబంధించిన చెరువు కాలువలపై, చెరువు శిఖం భూములపై ప్రత్యేక దృష్టి పెట్టి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, రవీందర్, అనసూర్య, తడుక రాములు, గుజ్జె దేవదాస్, సత్తయ్య, కార్మిక సంఘాల నాయకులు అన్నారు.



## అమ్మ వారికి 101 రకాల నైవేద్యాలు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం గోరంటాల గ్రామంలో అమ్మవారికి 101 ప్రసాదాలను నైవేద్యంగా భక్తులు సమర్పించారు. అమ్మ వారు నిన్న దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మ వారికి నైవేద్యంగా పులిహోర, లడ్డు, బాద్షా, చక్కెర పొంగలి ఇలా 101 రకాల పదార్థాలను ప్రసాదాలుగా నివేదించారు. అమ్మ వారిని దర్శి దర్శించుకునేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు.





## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 1 : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం పాల్వంచ మండలం తోగూడెం%-%2 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పోషణ్ వాటిక (న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు విషయమై అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి తోడ్పడే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలని, వాటిని సమర్థవంతంగా సంరక్షించడం ద్వారా చిన్నారులు గర్భిణి, పాలిచ్చే తల్లులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లి%-%శిశు ఆరోగ్యంపై విశేషంగా చర్చించారు. ముఖ్యంగా ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం పంపిణీ విధానం పై సమీక్ష జరిపి, తల్లుల నుండి నేరుగా "బాలామృతం" వినియోగం ఎలా జరుగుతోంది? పిల్లలు తీసుకుంటున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్న అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తల్లులు అందిస్తున్న సమాధానాలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి కేంద్రాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి అంగన్వాడి కేంద్రం సమయానికి ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులు ఆహారం తీసుకునేలా పర్యవేక్షించాలి. పోషణ్ వాటికల ద్వారా స్వయం పూర్ణత సాధించడమే లక్ష్యం కావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, సూపర్వైజర్ అశోక , ఏపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు

### ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 1 : విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ మందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.



## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### మటన్ మార్కెట్ సెంటర్‌లో మహా అన్నప్రసాద వితరణ

హుజూర్ నగర్ అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని 17వార్డు మటన్ మార్కెట్ సెంటర్ మహిళా భక్త మండలి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి సన్నిధానంలో శ్రీ అమ్మవారిని మహిషాసురమర్దిని దేవి అలంకరణ అవతారంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వాహకులతో కలసి హుజూర్నగర్ సీఐ చరమందరాజు మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్ గౌడ్, ప్రముఖ వ్యాపారస్తులు ఏలూరి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులను శాలువాల తో కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సీనియర్ రంగస్థలం కళాకారులు దొంతగాని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్లూరి హరిబాబు, బెల్లంకొండ చిరంజీవి, బెల్లంకొండ వెంకటనారాయణ,కోల మట్టయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, పండ్ల హుస్సేన్ గౌడ్, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, దొంతగాని రాజా రమేష్, బత్తిని శ్రీనివాస్, సత్యనారాయణ, బెల్లంకొండ సత్యనారాయణ,బత్తిని మల్లయ్య , తండు వినోద్, గుండుసాయి, దొంతగాని, మణిదీప్, బత్తిని సాయి, జమాల్ పూరి దేవా, దేవీ నవరాత్రుల మహిళ ఉత్సవ కమిటీ సభ్యులు బత్తిని ధనలక్ష్మి, బెల్లంకొండ శోభ, కొమ్మగాని వెంకట్రావమ్మ, ఎరగాని చిన్న మంగ, బెల్లంకొండ సంధ్య కప్పల భవాని , గుండు అనసూయ, బెల్లంకొండ మారమ్మ, తండు ఎల్లమ్మ, ఎదగాని సునీత, బత్తిని శైలజ తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్ లైన్ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు




వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1 : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్/ఫిర్యాదుల కేంద్రం, బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక




హుజూర్ నగర్ అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): సర్వీస్‌లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు నివ్వాలని, సిపిఎస్ రద్దు తో సహా అన్ని ఆర్థికపరమైన డిమాండ్లను పరిష్కరించి వేతన సవరణ చేపట్టాలని ఎస్ టి యు రాష్ట్ర పరిశీలకులు కొనకంచి వీర రాఘవులు అన్నారు. హుజూర్నగర్ ఎస్ టి యు భవన్ లో జరిగిన సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వసభ్య సమావేశంలో సూర్యాపేట జిల్లా ఎస్టియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బంధం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పాలూరి అంజయ్య, ఆర్థిక కార్యదర్శిగా నేలపట్ల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు వీర రాఘవులు ప్రకటించారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా బి రామచంద్రారెడ్డి, రాంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా టి భాస్కరరావు, బూర వెంకటేశ్వర్లు, భూక్య చందూలాల్, గుండు ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా కీత శ్రీనివాసరావు, భూక్య రూప్లానాయక్, నందిపాటి సైదులు, షేక్ మాభాష, కంచుగంటి వెంకటేశ్వర్లు, అనంతు రామారావు, బి పవన్, మహిళా ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటరమణ, వలిశెట్టి రాణి, కార్యదర్శులుగా మోదుగు రంగారెడ్డి, నుస్రత్ జహాన్, స్వర్ణలత, నేలపట్ల కల్పన, కోటగిరి శివయ్య, పిల్లుట్ల రామ్మూర్తి, బెజవాడ శ్రీనివాస్ సాంస్కృతిక కార్యదర్శిగా తంగెళ్ళపల్లి లోకేష్, మంజునాథ్, ఆర్థిక సంఘం సభ్యులుగా కొండ వీరబాబు, రామిశెట్టి వీరనారాయణ,కందుల యశోధర తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, సింగిరికొండ ఉపేందర్, కె వెంకటేశ్వరరావు, పిట్టల నాగేశ్వరరావు, చేపూరి నరసింహ రావు, జయరాం, టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి 10000 ఆర్థికసాయం

హుజూర్ నగర్ అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని 18 వార్డ్ శ్రీనగర్ కాలనీకి చెందిన పిల్లుట్ల బుదేవమ్మ ఇటీవల అకాల మరణం చెందనారు. వారి కుటుంబం చాలా పేద కుటుంబం కావడంతో 19వ వార్డ్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, తెలంగాణ విద్యాసమితి రాష్ట్ర అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ మిత్రబృందం కలిసి రూ.10000 ఆర్థికసాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు షైక్ సైదా మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు యల్లమ్మ వెంకటేశ్వర్లు, పిల్లుట్ల నర్సింహా, బానోతు రమ్య, జాల ప్రశాంత్ బానోతు నాగ నాగులమీరా పాల్గొన్నారు.



## రగుడు గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షునిగా బూర యాదగిరి

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు గ్రామ అభివృద్ధి కమిటీ %ఎణజ% అధ్యక్షులు గా బూర యాదగిరి ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ విడిసి అధ్యక్షులు పోచవేని గంగయ్య, గుగ్గిళ్ళ కొమురయ్య, దొంతుల చందు యాదవ్, వంగ నరేష్ , మాస బాలయ్య , పోచవేని ఎల్లయ్య, వంగ వెంకటేశం, వంగ లక్ష్మణ్, సిరిసిల్ల లింగం, సిరిసిల్ల నర్సయ్య నాంపల్లి శ్రీనివాస్ ఇటిక్యాల నారాయణ , బోడ శ్రీనివాస్, కాసర్ల సతీష్ అన్ని కుల సంఘాల అధ్యక్షులు గ్రామ యువకులు పాల్గొన్నారు. నా పైన నమ్మకంతో నన్ను ఎన్నుకున్న వారందరికీ ,నా ఎన్నికలకు సహకరించిన నా ప్రియ మిత్రులకు అన్ని కుల సంఘాల అధ్యక్షులకు, నూతన అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.




## రావణ దహనం కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి రావాలి

### మాజీ మున్సిపల్ ఛైర్మన్. ఆడెపు రవీందర్

### రాజన్న సిరిసిల్ల జిల్లా హిందూ ఉత్సవ కమిటీ పిలుపు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాల నుండి రావణ దహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సిరిసిల్ల రామ్ లీలా మైదానంలో దసరా రోజు నాలుగు గంటలకు రావణ దహనం సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. హిందూ ఉత్సవ సమితి సభ్యులు, సిరిసిల్ల నాయకులు, పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### పొంగులేటి క్యాంప్ కార్యాలయంలొ స్థానిక సన్నాహాక సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 1 : కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న మాజీ జెడ్పి ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ ఎవరిని అభ్యర్థి గా నిర్ణయిస్తే వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాల్సిన భాద్యత అందరిదన్నారు. ఖచ్చితంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి, గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ, సింగరేణి యూనియన్ ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేసి కష్ట పడ్డవారికే ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రజాభిమానం ఉన్న వారికే టికెట్లు వస్తాయని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తల ముఖంలో ఆనందం చూడాలన్న ఆలోచన అధిష్టానం దృష్టిలో ఉందని, సమన్వయంతో పని చేసే వారికి పార్టీ ప్రాధాన్యం ఇస్తుందన్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ రమేష్ జి

నాగార్జునసాగర్ అక్టోబర్ 1 వాయిస్ టుడే ప్రతినిధి: దసరా మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రులలో భాగంగా బుధవారము మాజీ కౌన్సిలర్ ఉద్యమ నాయకులు హిరేకర్ రమేష్ జి,కుటుంబ సమేతంగా హిల్ కాలనీలోఉన్న అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో ప్రజలందరికీ కూడా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించినట్లుగా ఆయన తెలిపారు. ఈ ఏడాది బతుకమ్మ మహోత్సవాలను కూడా ఆడంబరంగా నిర్వహించామని తెలంగాణ ఆడపడుచులందరూ కూడా సాంప్రదాయ పద్ధతిలో దసరా పండుగను నిర్వహించుకున్నట్లు ఆయన తెలిపారు.



## పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు, రేడియం జాకెట్లు, అప్రాన్‌లను పంపిణీ

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-01 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు చేతుల మీదుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ నీటి సరఫరా సిబ్బందికి ఫీల్డ్ స్టాఫ్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రేడియం అప్రాన్ లు రేయిన్ కోట్, లు ఎమ్మెల్యే చింతకుంట రమణారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు సరఫరా సిబ్బందికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రైన్ కోట్స్, అప్రాన్లు, ధరించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల డ్రైవర్లకు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మినుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.




## ఘనంగా సద్దుల బతుకమ్మ

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు గుణక తంగేడు బంతి, టేకు, అనేక పువ్వులతో బతుకమ్మను పేర్చి ఎత్తుకొని తీసుకెళ్లి సాంప్రదయబద్ధమైన చప్పట్ల ఆటపాటలతో బతుకమ్మను పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

# ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి: సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-01 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో దుర్గా నవరాత్రి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై అష్టైశ్వర్యాలు ధన కనక వస్తు వాహనాలు కలిగి ఉండాలని, కోరారు. అనంతరం దుర్గా నవరాత్రులలో భాగంగా పదవరోజు మైసాసుర మర్దని అవతారంలో అమ్మవారిని అలంకరించి అన్ని విధాల కాలుష్య శ్రీ చక్ర నవగ్రహ పంచపాలిక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, నల్ల శంకరయ్య పేగడ కిషన్ ఎలగం శ్రీనివాస్, చొప్పరి సదయ్య శ్రీరాముల శంకర్ ఓడ్నాల రమేష్, పెగడ ఆంజనేయులు, కిషన్, ఆగండ్ల,శ్రీనివాస్, చొప్పరి నరేష్, పూసాల గ్రామ ప్రజలు సుల్తానాబాద్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెరిక వాడలో మహా అన్నదాన కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ, ప్రముఖులు దిడ్డి నరేందర్**

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01 : వరంగల్ తూర్పు అండర్ బ్రిడ్జి పెరకవాడలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజు లో భాగంగా అమ్మవారి నీ, దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని ఎరుపు రంగు చీరతో అలంకరించి ప్రత్యేకంగా అలంకరణలు, విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మహా అన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమనికి, స్థానిక ప్రముఖులు, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ దిడ్డి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1000 మంది పైగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు దిడ్డి నాగరాజు, శ్రీకాంత్, హేమంత్, స్థానికులు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండల జడ్పీటీసీ బరిలో సామాజిక ఉద్యమకారుడు నాగిని శ్రీనివాస్



కొత్తపల్లి,అక్టోబర్ 01(వాయిస్ టుడే): కొత్తపల్లి జడ్పీటీసీ బరిలో మండలానికి చెందిన ఎలగందుల గ్రామ నివాసి సామాజిక ఉద్యమకారుడు నాగని శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి ప్రజలకు సేవ చేయాలని ప్రజల మనిషిగా పోటీలో నిలబడుతున్నారు. ఈ సందర్భంగా నాగిని శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక ఉద్యమంలో పాలుపంచుకుంటూ మండలంతో పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ ఇబ్బందులను గుర్తించి సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల కష్టాలు తన కష్టాలుగా సత్వర చర్యలు తీసుకునేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వివిధ రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచే వరకు వాగ్దానాలు ఇచ్చి తరువాత ప్రజలను మోసం చేస్తున్నారని,అలాగే పార్టీలకు అతీతంగా కొందరు నాయకులు ధనార్జనే ధ్యేయంగా ప్రజల సమస్యలు విస్మరించి తమ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. తనను వచ్చే ఎన్నికల్లో జడ్పీటీసీ గా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలు తన కష్టంగా బావించి సదా ప్రజాసేవలో ఉంటానని హామీ ఇచ్చారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

కరీంనగర్, అక్టోబర్ 01(వాయిస్ టుడే): స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ నేటి యువత రేపటి వృద్ధులు,వృద్ధాప్యంలో వారి బతుకు శాపంగా మారకూడదు పెద్దవారీనీ గౌరవిద్దాం చివరలో తోడుగా ఉందాం. ప్రతి సంవత్సరం వృద్ధుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ జేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ సంయుక్త కార్యదర్శి వి. శ్రీధర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, నయన్ పటేల్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృవియోగం



బండ్లగూడ జాగీర్, తిమ్మాజీపేట,: మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డికి మాతృ వియోగం కలిగింది. గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్నేహిత హిల్స్‌లో నివాసం ఉంటున్న లక్ష్మారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. బుధవారం ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని స్వగ్రామమైన తిమ్మాజీపేట మండలం ఆవంచకు తరలించారు.

# సువర్ణాపురంలో మహా అన్నదానం

ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని సువర్ణాపురం వైఎస్ఆర్ సెంటర్ కనక దుర్గమ్మ విగ్రహం వద్ద ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ పసుపులేటి లక్ష్మి దేవేంద్రం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిందని. పలు ఆలయాలు, మండపాలు, చలువ పందిర్లలో కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# అక్రమంగా మాంసం విక్రయిస్తే చర్యలు తీసుకోండి

**– సీ ఐ వీరప్రసాద్‌కు వినయోగదారుల సంక్షేమ సంఘం వినతిపత్రం అందజేత**

వేములవాడ, అక్టోబర్ 1 (వాయిస్ టుడే): గాంధీ జయంతి, దసరా పండుగ ఒకే రోజు రావడంతో మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్ లు కోళ్లను, గొర్లను కొస్తే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. సిఐ వీరప్రసాద్ సానుకూలంగా స్పందించి గాంధీ జయంతి రోజున ఎవరు అక్రమంగా మాంసం విక్రాయాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, ఉపాధ్యక్షులు సయ్యద్ షబ్బీర్, కోశాధికారి నందగిరి చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ మారుపాక నాగార్జున, కార్యవర్గ సభ్యులు గుడిసె ప్రవీణ్ లు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-01 వాయిస్ టుడే: అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శానసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు డెబ్బై ఐదవ జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి వారి కుటుంబసభ్యులతో స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు నలభై సంవత్సరాలు మాస్ లీడర్ పనిచేసి ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్నటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గా ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి అని అలాగే ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప నాయకుడని అన్నారు. అలాగే రాజ మల్లన్న ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంధాలయ చైర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాలి: మంత్రి సీతక్క



ములుగు : కాంగ్రెస్ పార్టీ ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాలని రాష్ట్ర మంత్రి సీతక్క ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అందరిని గెలిపించే బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించి అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రవిచందర్, నాయకులు భగవాన్‌రెడ్డి, గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన దాస్యం



వడ్డేపల్లి : మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మాజీ చీఫ్ విప్, భారాస హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బుధవారం కలిసి, ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# నగరంలో వైద్యురాలి అదృశ్యం!



మట్టెవాడ: వరంగల్ నగరంలో వైద్యురాలు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నెల 23న వైద్యురాలి అదృశ్యంపై మట్టెవాడ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కరుణాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ నగరానికి చెందిన తంగెళ్ల కల్యాణి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆమె భర్త విజయ్‌కుమార్ ఎంజీఎంలోనే ఈఎన్‌టీ విభాగంలో వైద్యుడు. సెప్టెంబరు 23న విధులు ముగించుకొని తెల్లవారుజామున ఆటోలో హనుమకొండ వైపు వెళ్లారు. అనంతరం కాజీపేట రైల్వే ప్లాట్‌ఫాంపై కనిపించారు. ఆ తర్వాత వైద్యురాలి ఆచూకీ తెలియరాలేదు. భర్త డా.విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు విజ్ఞప్తి మేరకు వివరాలు బయటపెట్టలేదని సీఐ కరుణాకర్ తెలిపారు. కొన్నేళ్లుగా డా.కల్యాణి మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. కాగా మానసిక సమస్యలున్నప్పటికీ.. ఏ విధంగా విధులు నిర్వర్తించారని వైద్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆమె వద్ద చికిత్స తీసుకున్న పలువురు ఆందోళన చెందుతున్నారు.

# ఇక వెళ్లొస్తా.. నేలరాలిన రాజకీయ దిగ్గజం



తుంగతుర్తి, సూర్యాపేట పట్టణం: ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయ ప్రస్థానంలో ఓ గొప్ప నాయకుడు అస్తమించారు. జనహృదయ నేతగా పేరుపొందిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు మొత్తంగా నాలుగుసార్లు విజయం సాధించారు.

**లింగాలలో జన్మించి**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాలకు చెందిన రాంరెడ్డి నారాయణ రెడ్డి కమలమ్మ దంపతులకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వీరిలో మూడో కుమారుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి. ఇతని పెద్ద సోదరుడు వెంకట్‌రెడ్డి సైతం సుజాత నగర్, పాలేరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా పని చేశారు.

తుంగతుర్తికి అల్లుడిగా: విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం తుంగతుర్తికి చెందిన దేశ్‌ముఖ్‌ల కుటుంబం ఉప్పునూతల సర్వోత్తంరెడ్డి, కౌసల్యాదేవిల రెండో కుమార్తె వరూధినీ దేవితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు సర్వోత్తం రెడ్డి.

ప్రముఖుల నివాళి: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

**ఆలయ కమిటీ ఛైర్మన్‌గా ప్రస్థానం**

వివాహం జరిగిన తర్వాత కొన్ని సంవత్సరాలకు కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మొదట వారి పూర్వీకులు తుంగతుర్తిలో నిర్మించిన పట్టాభి రామచంద్రస్వామి ఆలయానికి ఛైర్మన్‌గా వ్యవహరించారు. జనాకర్షణ నేతగా ఎదిగిన ఆయన తుంగతుర్తిలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ఠపరుస్తూ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారు. ఏ ఆపద వచ్చినా వారిని ఆదుకునేందుకు వెనకడుగు వేసేవారు కాదు. తనను నమ్ముకుని ఉన్న నాయకుల ఉన్నతికి ఎంతో కృషి చేశారు.

**గోదావరి జలాల సాధనకు కృషి**

తుంగతుర్తి నియోజకవర్గ రైతులకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎట్టకేలకు గోదావరి జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చారు. 2009లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డితో కలిసి వెలిశాల వద్ద గోదావరి జలాలకు పూజలు చేశారు.